క్లుప్తంగా

జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థి వైభవ్

గోదావరిఖనిటౌన్: నగరంలోని స్థానిక సెక్రెడ్ హార్ట్ పాఠశాల విద్యార్థి టి.వైభవ్ ఇటీవల మంథనిలో నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీల్లో కంబైన్డ్ డిస్ట్రిక్ట్ లెవల్‌కి వైభవ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ లవ్‌లీ జాకబ్, ప్రిన్సిపాల్ ఈశ్వరి పాలెపు, ప్రైమరీ ఇన్‌చార్జి ఇన్నమ్మ, పీఈటీ ఎం.శ్రీనివాస్, డి.వెంకటేశ్, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన ఎంఎస్ రాజ్‌ఠాకూర్‌ను శనివారం గోదావరిఖని నాయకులు సన్మానించారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. నాయకులు పెంచాల తిరుపతి, దీటి బాలరాజు, మహంకాళి స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాచాపూర్‌లో హోమం

జూలపల్లి: మండలంలోని కాచాపూర్‌లో పోచమ్మ బోనాల ఉత్సవం సందర్భంగా శనివారం బొడ్రాయి వద్ద ప్రత్యేక హోమం నిర్వహించారు. హోమంలో సర్పంచ్ బంటు ఎల్లయ్య, ఎంపీటీసీ శ్రీలత కుమార్, మాజీ సర్పంచ్ బట్టు సంజీవ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గండు సంజీవ్ పాల్గొన్నారు.


కార్తీకమాసం విశిష్టతపై అవగాహన



తులసి పూజలో అంగన్‌వాడీ చిన్నారులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో కార్తీకమాసం చివరి రోజు శనివారం చిన్నారులకు పూజాఫల విశిష్టతపై అవగాహన కల్పించారు. ప్రధానంగా కార్తీకమాసంలో తులసి, ఉసిరి పూజలు చేసుకునేందుకు గల కారణాలను వివరిస్తూ తులసీ, కృష్ణుల పూజలు, రంగవల్లి ముగ్గులు తదితర ఆధ్యాత్మిక పుణ్యఫలాలపై చిన్నారులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకురాలు పెండ్యాల విమలమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వృద్ధులకు స్వెట్టర్లు పంపిణీ



స్వెట్టర్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామంలో చలికి తట్టుకోలేని వృద్ధులకు స్థానిక నాయకులు కన్నెబోయిన ఓదెలుయాదవ్ శనివారం స్వెట్టర్లు పంపిణీ చేశారు. ఉపసర్పంచు పాకాల సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాకాల కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న దివ్యాంగులు

కమాన్‌పూర్: దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ పలువురు దివ్యాంగులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం మున్సిపల్ కౌన్సిలర్ నూగిల్లయ్య మల్లయ్య దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.

ఉచిత బస్సు ప్రయాణం రైట్ రైట్



సుల్తానాబాద్ : బస్సులో ప్రయాణిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంథనిలో..



ఓదెల: గుండ్లపల్లెలో..

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని శాస్త్రినగర్ నుంచి సుల్తానాబాద్ బస్టాండ్ వరకు ఆర్టీసీ బస్సు పల్లె వెలుగులో కాంగ్రెస్ మహిళా నాయకులతో కలిసి ప్రయాణం చేశారు.

మంథని: మంథని బస్‌స్టాండ్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకాన్ని శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ఓదెల: మండలంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, సీనియర్ నాయకులు పుప్పాల శంకర్ శనివారం ప్రారంభించారు.

రామగిరి: టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. శనివారం నాగేపల్లి గ్రామంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించాడు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ 15వ డివిజన్ కార్పొరేటర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో మహిళలు సంబరాలు జరుపుకున్నారు. అలాగే రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ లావణ్య మహిళలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం సబ్బితంలో కాంగ్రెస్ నాయకుడు కందుల అశోక్ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేస్తున్న మహిళలకు మాజీ పూలు అందించారు.

ఎలిగేడు: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం శుభపరిణామమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు అన్నారు.

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంపై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

విద్యార్థులు పది జీపీఏ సాధించాలి



విద్యార్థులతో సాక్షి మీడియా ఏడీవీటీ డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: పదో తరగతి విద్యార్థులు 10జీపీఏ సాధించాలని సాక్షి మీడియా సంస్థల ఏడీవీటీ డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్‌లోని దివంగత నేత మాజీ ఎమ్మెల్యే కాల్వ లీలావతి రాంచంద్రారెడ్డి నిలయంలోని వేద వ్యాస హైస్కూల్లో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. 2022–23లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు అత్యున్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సదయ్య, కరస్పాండెంట్ ఉమామహేశ్వర్, పీఈటీ దివాకర్ ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో సీఈవో శ్రీనివాస్, కాల్వ అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కోలేటి రాజమ్మ, కాల్వ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యానికి, ఆత్మరక్షణకు కరాటే దోహదం

సుల్తానాబాద్ : ఆత్మస్థైర్యానికి, ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందన్నారుఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కర్ర సాము, కత్తి సాము, మల్లయుద్ధం, విలు విద్య ఇవన్నీ మన యుద్ధ విద్యలు. అయితే కరాటే ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిందన్నారు. మనల్ని మనం కాపాడుకోవడానికి కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన బెల్ట్ టెస్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్‌మాస్టర్ వసంత్ కుమార్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



విద్యార్థులతో నరేందర్‌రెడ్డి

సీఎం రేవంత్‌కు హర్కర శుభాకాంక్షలు

రామగుండం: పట్టణానికి చెందిన పీసీసీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్‌రావు శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందించి శుభాకంక్షలు తెలిపారు.



ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి జెండా కూడలిలో..



ఎలిగేడులో కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ధర్మారంలో..



రామగుండం: అంతర్గాం జంక్షన్‌లో..



సుల్తానాబాద్‌లో వేడుకలు



కాల్వశ్రీరాంపూర్: బస్టాండ్ చౌరస్తాలో..

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని జెండాకూడలిలో శనివారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నాయి. సబ్బితంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద స్వీట్లు పంపిణీ చేశారు.

ఓదెల: మండలంలోని గ్రామాల్లో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు.

ఎలిగేడు: మండల కేంద్రంలోని కూరగాయాల మార్కెట్‌లో వేడుకలు నిర్వహించారు. అనంతరం శ్రీభవానీ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ధర్మారం: కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ధర్మారం మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

రామగుండం: కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలతో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రమాణ స్వీకారం పురస్కరించుకొని పార్టీ శ్రేణులు శనివారం వేడుకలను నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని బస్టాండ్‌లో ప్రయాణికుల మధ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

పాలకుర్తి: మండలంలోని కన్నాల రజీవ్‌కాలనీలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ముత్తారం: ముత్తారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ బస్టాండ్ చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ నాయకులు స్థానిక తెలంగాణ చౌరస్తాలో కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి హాజరై కేక్ కట్ చేశారు.

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.

రామగిరి: స్థానిక శ్రీపాద భవన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

బొక్కలవాగు మళ్లింపు పనుల పరిశీలన

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో కోల్‌మైన్ పనుల్లో భాగంగా బొక్కలవాగు మళ్లింపు పనులను శనివారం సేఫ్టీ (కార్పొరేట్) జీఎం గురువయ్య పరిశీలించారు. వాగు మళ్లింపు తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికల గురించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు, రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య, ప్రాజెక్టు అధికారులు ఎస్.రాధాకృష్ణ, కె.నాగేశ్వర్‌రావు, ఏరియా ఇంజనీర్ సీతారామం, సివిల్ డీజీఎం పద్మరాజు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న సేఫ్టీ జీఎం గురువయ్య

హెచ్‌ఎంఎస్‌ను ఆదరించండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న హెచ్‌ఎంఎస్ కార్మిక సంఘాన్ని ఆదరించాలని ఆర్జీ–2 ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచ్ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక కార్మిక సంఘం హెచ్‌ఎంఎస్ మాత్రమేనన్నారు. కార్మికుల హక్కుల సాధనకు, సంస్థ పరిరక్షణ కోసం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. 27న నిర్వహించనున్న సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్‌ను గెలిపించాలని కోరారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రామగుండం నగరకమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ కోరారు. శనివారం జీజీహెచ్‌కు వచ్చిన సందర్భంగా, యూనియన్ నాయకులు, కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలన్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, శనగరపు చంద్రశేఖర్, రమేశ్, రవికుమార్, తిరుమల, శనిగరపు మతీన, శేఖర్, అబ్దుల్ చాంద్ పాషా, శ్రావణి, రజియా, రాజేశ్వరి తదితరుల పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

గోదావరిఖని: స్థానిక అడ్డగుంటపల్లెలో అన్నాతమ్ముళ్లపై దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్సై సుగుణాకర్ శనివారం తెలిపారు. గత నెల 29న అదే ప్రాంతానికి మోహన్‌గుప్తాకు చెందిన కుక్క కరవడంతో రచ్చ సాగర్ గాయపడ్డాడు. ఈవిషయాన్ని అడగడానికి వెళ్లిన రచ్చకిరణ్, అతడి తమ్ముడు రచ్చ సాగర్‌పై మోహన్‌గుప్తా, అతడి షాపులో పనిచేసే ఇద్దరు కలిసి దాడిచేసి గాయపర్చారన్నారు. ఈమేరకు మోహన్‌గుప్తా, అతడి షాపులో పనిచేసే మరో ఇద్దరిపై కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకన్న, ఉపాధ్యక్షుడు బి.అశోక్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్జీ–2 ఏరియా పర్సనల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్‌ను కార్మికులతో కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాము, వెంకటేశ్, సారయ్య, నాగేష్, సమ్మయ్య, నాగరాజు, మహేందర్, వీరస్వామి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి తీవ్రగాయాలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌పై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గోదావరిఖనికి చెందిన సంఫీు అన్వేశ్ తన బైక్‌పై గోదావరిఖని వైపు వెళ్తుండగా ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డు రాజీవ్ రహదారి ట్రాఫిక్ సిగ్నల్ సమీపంలో ఒక ట్రాలీని ఢీకొని ఆర్టీసీ బస్సు కింద పడిపోయాడు. దీంతో అన్వేశ్ కాలుకు తీవ్ర గాయం కాగా స్థానికులు, ఎన్టీపీసీ పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

చెక్‌పోస్టులోకి దూసుకెళ్లిన కోల్ టిప్పర్



దెబ్బతిన్న వాహనం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ఆర్జీ–2 డివిజన్ ఏరియా వకీల్‌పల్లిగని సమీపంలోని చెక్‌పోస్టు వద్ద జరిగిన ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలు దెబ్బతిన్నాయి. శనివారం తెల్లవారుజామున కోల్ టిప్పర్ అదుపుతప్పి చెక్‌పోస్టులోకి దూసుకెళ్లింది. వకీల్‌పల్లిగని బంకర్ వద్ద బొగ్గులోడు చేసుకున్న లారీని డ్రైవర్ బాలాజీ జీడికె–11 ఇంక్లయిన్ దిశగా తీసుకెళ్తున్న క్రమంలో చెక్‌పోస్టు వద్ద అదుపు తప్పి చెక్ పోస్టులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలోఅక్కడే విధులు నిర్వహిస్తున్న గార్డుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. కాగా చెక్ పోస్టు వద్ద పార్కింగ్ చేసిన ఇద్దరి ఉద్యోగుల వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు

పాలకుర్తి: పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పాల్గొని స్థానికులనుద్దేశించి మాట్లాడారు. కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని జీవితం జీవించడానికే కానీ తనువు చాలించడానికి కాదని తెలిపారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి అన్నిదారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, అలాంటి ప్రమాదకర క్షణాల్లో మేమున్నామంటూ భరోసానిస్తే వారు దాని నుంచి బయటపడతారన్నారు. పదేళ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషిచేస్తూ ఇప్పటి వరకు 28మందిని కాపాడినట్లు

ఆయిల్‌పాం సాగువైపు రైతుల చూపు

ఓదెల: మండలంలో రైతులు పంటమార్పిడిల వైపు ఆసక్తిగా చూస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని జీలకుంట, కొమిర, ఓదెల, గుండ్లపల్లె, కనగర్తి గ్రామాల్లో రైతులు ఆయిల్‌పాం పంటలసాగు వైపు రైతులు ఉత్సాహంగా ఉన్నారు. అంతరపంటల భాగంగా రైతులకు ఆయిల్‌పాం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు చెప్తున్నారు. జీలకుంట గ్రామానికి చెందిన వంగల ప్రభాకర్‌రెడ్డి అనే రైతు ఎకరంనర భూమిలో 90మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి మండలం చిన్నకల్వల నుంచి ఆయిల్‌పాం మొక్కలు తీసుకువస్తున్నట్లు మండలంలోని రైతులు పేర్కొన్నారు.



ఆయిల్‌పాం మొక్కలు తీసుకెళ్తున్న రైతు

11న మంథనిలో గోదావరి హారతి

మంథని: మంథని గోదావరి వద్ద ఈ నెల 11న గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు గోదావరి మహాహారతి రాష్ట్ర కోకన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు. శనివారం మంథనిలో మహా హారతి పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, బోయిని నారాయణ, నారమల్ల కృష్ణ, గర్రెపెల్లి వెంకన్న, నాంపల్లి రమేశ్, బోగోజు శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కో-కన్వీనర్

మంత్రులను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

సుల్తానాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిని స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని వారి వారి నివాసాలలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులు బొంగోని అనిల్‌గౌడ్, వేముల అనిల్ గౌడ్, ఊట్ల వర ప్రశాంత్ ఉన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఆకట్టుకున్న అయోధ్య రామమందిరం నమూనా

జ్యోతినగర్: ఆ విద్యార్థులు సృజనాత్మకతలో మెరికలు అనే నానుడికి నిదర్శనంగా నిలిచారు. శనివారం ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు త్రివేది ప్రియాంక, ప్రాచి జాజు, వివేక్ గోయల్, నందిని, మణియార్ ఉపాధ్యాయులు సూర్యప్రకాష్ నేతృత్వంలో రూపొందించిన అయోధ్య రాంమందిరం నమూనా పలువురు చూపరులను ఆకట్టుకుంది.



తండ్రిని హత్య చేసిన కొడుకు అరెస్ట్

సుల్తానాబాద్‌రూరల్: మున్సిపల్ పరిధిలోని పూసాలకు చెందిన తీగల నర్సయ్యను హత్య చేసిన కేసులో అతడి కుమారుడు తీగల రాజేశంను అరెస్టు చేసినట్లు సీఐ జగదీశ్ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం ఆయన కేసు వివరాలు వెల్లడించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల నర్సయ్య కొడుకు రాజేశం 2002లో కాచాపూర్‌కు చెందిన తీగల కనకయ్యను హత్య చేయగా ఆ కేసులో జైలుకు వెళ్లాడు. ఈ సంఘటన జరగడంతో నర్సయ్య కాచాపూర్ నుంచి పూసాలలో నివాసం ఉంటున్నారు. రాజేశం జైలు నుంచి తిరిగి వచ్చిన తర్వాత పనిచేయకుండా ఖాళీగానే ఉంటున్నాడు. ఈక్రమంలో నర్సయ్య ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ఉన్న వరిధాన్యం ఆరబెట్టేందుకు కొడుకును శుక్రవారం రమ్మనడంతో తండ్రీ, కొడుకుల మధ్య గొడవ జరిగింది. నిందితుడు కోపంతో పక్కనే ఉన్న పెద్ద బండరాయితో తలపై గట్టిగా కొట్టాడు. దీంతో నర్సయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా శనివారం పూసాల శివారులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై ఉపేందర్, ఏఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ అశోక్ ఉన్నారు.



నిందితుడి అరెస్టు చూపిస్తున్న సీఐ జగదీశ్